# నిత్య జీవితంలో ఘర్షణ

పల్లవి : ఘర్షణ లేనిచో ఏ పనీ జరగదుగా
ఘర్షణ లేనీ జీవితాన్నూహించలేముగా
నేల మీద నడవాలంటే ఘర్షణ అవసరమూ
ఏ వస్తువునైనా పట్టు కోవాలంటే ఘర్షణ అవసరమూ ॥ఘర్షణ లేనిచో॥

చరణం: మబ్బుల్లో ఎగిరే పక్షి పిల్ల అయినా
నీటిలో ఈదే చేప పిల్ల అయినా
మనుషులు లాగే ట్రాలీ అయినా
రోడ్డు పై వేళ్ళే వాహనమయినా
ఘ ర్ష ణ ను తప్ప కుండా
అను భవించి తీ రా లి ॥ఘర్షణ లేనిచో॥

చరణం: స్పర్శలో ఉన్న రెండు తలాల మధ్య
సాపేక్ష చలనాన్ని వ్యతిరేకించును
గరుకుదనం వల్ల ఘర్షణ పెరుగును
అభిలంబ బలం వల్ల ఘర్షణ పెరుగును
స్ప ర్శం చే తల వైశాల్యం
ఘర్ష ణను మార్చ లేదుగా ॥ఘర్షణ లేనిచో॥

చరణం: ఘర్షణ వలన ఉష్ణం పుట్టును
ఘర్షణ వలన శక్తి నష్టమగును
యంత్రాల భాగాల మధ్యలో ఘర్షణ
యంత్రాల పనితీరునాటంక పరచును
ఘర్ష ణను తగ్గిం చుటకు
కందె నలు వాడి తీరాలి ॥ఘర్షణ లేనిచో॥

IGNITE PHYSICS * THINK BETTER *
ignitephysics.weebly.com

రచన
ఎం. జ్యోతి లక్ష్మి

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com

రచన
M.JYOTHI LAKSHMI - 8106449849
SA(PS) – ZPHS – EPURU VENKANNA PALEM
MUTHUKURU MANDAL- NELLORE DISTRICT.